# సవతుల కయ్యము

వడ్లు దంచిన బియ్యం నువ్వు పుచ్చుకుంటే
ఉత్త ఊకాకేల ఈ వాదులాట

చల్ల చేసిన వెన్న నీవుంచుకుంటే
చల్ల నీళ్ళకేల ఈ వాదులాట

విడెము చేసిన కల్మి నీవుంచుకుంటే
వట్టి పిప్పికేల ఈ వాదులాట

పట్టెమంచం పరుపు నీవుంచుకుంటే
నులకకుక్కి కేల ఈ వాదులాట

తప్పెరుగనమ్మ నెనొక్కటీయు
ఈలాగు వాదమ్ము సవతులుజేయు

ఇద్దరిని వోదార్చలేకనె శివుడూ శిరస్సున జాలారి గంగనే వుంచి
తొడలపై పార్వతీదేవినే వుంచి వెళ్ళె ఆ శివుడు కైలాసగిరికి

శివుని కథలు ఎవ్వరు పాడిన విన్న

ఇష్టార్ధఫలములు ఇంపుగాగలుగు

మోక్షసిద్ధియు గలుగు ముక్తియూగలుగు

ధనధాన్య సమృద్ధి చాలగలిగుండు